ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక


శుక్రవారం 4 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 196 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పరుగులు తీస్తున్న పసిడి ధర..





# డిజిటల్ కార్డు..
# ఫ్యామిలీకి రక్షణ కవచం

**హైదరాబాద్, అక్టోబర్ 3 (అక్షరం న్యూస్)**

సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.రేషన్‌కార్డు కోసం గత పదేళ్లు ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారన్నారు. సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌లో కుటుంబ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



- సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకొస్తాం
- ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు
- కేటీఆర్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు
- దోచుకున్న సొమ్ము నుంచి రూ.500కోట్లు ఇవ్వండి
- ఈటల రాజేందర్.. ప్రధాని వద్దకు వెళదాం

మిగతా 2లో..

## సన్నవడ్ల కొనుగోలుకు
# ప్రత్యేక కేంద్రాలు

- సన్నరకాలకు రూ. 500 బోనస్ ఇవ్వాలె
- రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 వేల సెంటర్లు
- అవసరమైతే కొత్తగా ఐకేపీ సెంటర్లు
- గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచండి
- తాలు, తేమ పేరుతో మోసం చేస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి
- రాష్ట్రంలో 100% సన్నవడ్లు పండిచేలా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో సీఎం రేవంత్ రెడ్డి

2లో

## కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన
# తప్పులను సరిదిద్దితున్నాం

**హైదరాబాద్, అక్టోబర్ 3 (అక్షరం న్యూస్)**

కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.



## రైతులకు మంత్రి తుమ్మల
# గుడ్ న్యూస్

**హైదరాబాద్, అక్టోబర్ 3 (అక్షరం న్యూస్)**

రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గుడ్ న్యూస్ చెప్పారు. అర్హులు అయ్యి ఉండే ఇప్పటి వరకు రుణమాఫీ కాని రైతులందరికి త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురికావొద్దని.. ధైర్యంగా వ్యవసాయం చేయండి మీకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతాంగానికి భరోసానిచ్చారు. నా తల తాకట్టు పెట్టి అయిన రైతాంగానికి తోడుగా



## కేటీఆర్, హరీశ్‌రావులపై సైబరాబాద్‌లో
# కేసు నమోదు

మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు



2లో..

# కేకుల్లో క్యాన్సర్ కారకాలు

- బ్లాక్ ఫారెస్ట్, రెడ్ వెల్వెట్‌లు ప్రమాదకరం
- బెంగళూరులో 235 శాంపిళ్లను పరీక్షించిన ప్రభుత్వం
- 12 శాంపిళ్లలో హానికర పదార్థాలు ఉన్నట్లు వెల్లడి

బెంగళూరు, అక్టోబరు 3(అక్షరం న్యూస్):

కేకులంటే మీకు ఇష్టమా? బ్లాక్ ఫారెస్ట్, రెడ్ వెల్వెట్ వంటి కంటికి ఇంపుగా కనిపించే కేక్స్ చూస్తే తినకుండా ఉండలేని బలహీనత మీకు ఉందా? అయితే మీ ఆరోగ్యం ప్రమాదంలో పడినట్లే. మీకు క్యాన్సర్ వచ్చే చాన్స్ ఎక్కువ అవుతున్నట్లే. కర్ణాటక ఆహార భద్రత, నాణ్యత శాఖ ఈమేరకు గురువారం ఓ ప్రకటన జారీ చేసింది. ప్రజలు అత్యధికంగా ఇష్టపడే కేకుల్లో అనారోగ్య కారకాలైన రసాయనాలు ఉన్నట్లు పేర్కొంది. కాటన్ క్యాండీ, గోబీ మంచూరియాల్లో వాడే 'రోడమైన్ బీ'



## ఇంటర్ విద్యార్థులకు
# గుడ్ న్యూస్..

దసరా సెలవులు ప్రకటించిన బోర్డు




2లో..

## బీఆర్ఎస్, బీజేపీలది ఢిల్లీలో దోస్తాన..
# గల్లీలో కొట్లాట..

మంత్రి పొన్నం ప్రభాకర్




2లో..

## కేటీఆర్‌పై మరోసారి మంత్రి
# కొండా సురేఖ ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబర్ 3 (అక్షరం న్యూస్)**

: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. "తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు



# తల్లాడ మండలంలో వరి పంటలను పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. త్రివేణి**

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి , నూతనకల్, వెంగన్నపేట గ్రామాలలో వివిధ వరి పంటలను పంట నమోదు తనిఖీల్లో భాగంగాగురువారం సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. త్రివేణి తో గ్రామాలలో వివిధ వరి పంటలను పరిశీలించారు.దీనిలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులకు ప్రస్తుత పరిస్థితులలో వరి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ..1.వరి: ప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ంమా%శీ%కోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.. :కొన్ని పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి రాగి ధాతు శిలీంధ్రనాశిని అనగా కాపర్ హైడ్రాక్సైడ్ 2.0గ్రా. ం (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైర్లలో పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు.్న ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వేయాలి..వరిలో సుడిదోమను గమనించడం జరిగింది విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి



వేయరాదు.ముఖ్యంగా అంకురం నుండి చిరుపొట్ట దశలో దోమ ఉధృతిని దోహదపడే క్లోరోపైరిఫాస్, ప్రొఫెనోఫాస్ మరియు సింథటిక్ పైరిత్రాయిడ్ మరియు బయో మందులను ఆకుముడత పురుగు నివారణకు పిచికారి చేసినట్లైతే సుడిదోమ ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. వాటి బదులుగా ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాల్న దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.లిపిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.48 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుంది.అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఎసిఫెట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి ఎండి తాజుద్దీన్ తెలియజేశారు.

# మహిళలు ఎలాంటిఇబ్బందులు ఎదురైనా షీ టీంను సంప్రదించాలి...

**మహిళల భద్రత మరియు రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా : పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,**

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ ) తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, %ు= ఎశీఎవ%, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో లిరామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కులి కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.సెప్టెంబర్లి నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కి మొత్తం 08 పిర్యాదులు రావడం జరిగింది. అందులో 05 పిర్యాదులు పెద్దపల్లి మరియు మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది,01 పిటిషన్ విమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాదునుండి రావడం జరగింది . 02 పిర్యాదులు తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 02 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. 04 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. లిరామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 46 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -24, మంచిర్యాల జోన్ పరిదిలో - 22 అదేవిధంగా 185 హాట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -98, మంచిర్యాల జోన్ పరిదిలో - 87 మరియు ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందనీ సిపి తెలిపారు.

# శాంతి నిలయంలోని దివ్యంగులకు అన్నదానం..

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**



మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ వాస్తవ్యులు తిగుల్ల రాజేష్, కృష్ణవేణి దంపతులు బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంలోని ధివ్యంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, తిగుళ్ళ రాజేష్, తిగుళ్ళ కృష్ణవేణి, సిస్టర్ ఆల్ ఫీ, శ్యామల, రోసాలియా తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్

## సన్మానించిన లోనే శ్రావణ్ కుమార్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 03 :**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రోగ్రాంలో భాగంగా రఘునాథపల్లి మండలం లోని మాదారం, కన్నాయపల్లె గ్రామాలు పైలట్ గ్రామాలుగా ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా కన్నాయపల్లి గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రోగ్రాంలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష పర్యవేక్షించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈసందర్భంగా తమ గ్రామం మొదటి విడతలో పైలెట్ గ్రామంగా ఎంపిక కావడం సంతోషకరమని లోనే శ్రావణ్ కుమార్ అన్నారు. కన్నాయపల్లి గ్రామంలో మొత్తం 196 కుటుంబాలు ఉన్నాయని, ఇంటింటికి వచ్చిన అధికారులకు గ్రామ ప్రజలు సహకరించి పూర్తి వివరాలు అందించి సర్వేను పూర్తి చేసుకోవాలని తెలిపారులి ఈ ప్రోగ్రాం లో కలెక్టర్ తో పాటు మండల ఎమ్మార్వో గారు మరియు ఆర్టీవో గారు మండల అధికారులు పాల్గొనడం జరిగిందిలి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పగిడిపాల అశోకు,మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, నలుగురి ఉపేందర్,వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు గ్రామ రైతులు,యూత్ నాయకులు పాల్గొన్నారు

# ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలిలి

**రామగుండము కమీషనరేట్ పరిధిలో మొత్తం.566 దుర్గామాత విగ్రహాలు**

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి. దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి. మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలీ. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల వద్ద విధిగా ఒకటి లేదా రెండు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అగ్ని ప్రమాదం జరగకుండా అగ్రుని జగ్లరత్కుహాలు తీసుకోవాలి ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకువేల్తారు అనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరు. దుర్గామాత మండపము వద్ద బ్యారికేటింగ్ కట్టాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్ మరియు నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని సీపీ శ్రీనివాస్ సూచించారు.

# పట్టభద్రుల ఓట్ల నమోదు భారీ ఎత్తున చేపట్టాలి...!

**నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 03 (అక్షరం న్యూస్):**



2025 జనవరిలో జరుగు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2021 మార్చి 31 వరకు డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రుల ఓట్ల నమోదు భారీ ఎత్తున చేపట్టి, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నమోదు ప్రక్రియకు కావలసిన ధ్రువీకరణ పత్రాలు..డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రుల డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్, ఆధార్ కార్డు, ఫోటో, ఓటర్ గుర్తింపు కార్డు, జతపరచి ఆన్ లైన్ లో ఫారం 18 నింపి అప్లికేషన్ చేస్తే వచ్చే అప్లికేషన్ ఐడితో కూడిన ప్రింట్ కాపీని ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయంలోని ఎన్నికల విభాగంలో అందించాలని, లేదా ఆఫ్ లైన్లో ఎన్నికల విభాగంలోని ఫారం 18 దరఖాస్తు తీసుకొని అక్కడే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతపరచి రశీదు పొందవచ్చని ఆయన తెలిపారు.

# దుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పూజలు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 3 అక్షరంన్యూస్**

గుర్రాలపాడు గ్రామంలో ఖమ్మం గ్రానైట్ ఆల్ బెంగాలి సర్వజనిక్ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల కుండాలని ఆకాశించారు..బతుకమ్మ దసరా వేడుకలు ప్రజలు శాంతియుత వాతావరణాన్ని జరుపుకోవాలని సూచించారు.. ప్రధానంగా దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భక్తులు నిష్టతో అమ్మవారికి పూజలు చేయలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పాటిబండ్ల యుగంధర్, కోటేశ్వరరావు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన రహీం

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ శాసనసభ ఎన్నికల్లో (2018, 2023) కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మక్కాన్సింగ్ ఓడించడానికి ప్రయత్నించిన వారికి ప్రస్తుతం పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కష్టపడి పని చేస్తూ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసిన వారి పట్ల నిర్లక్ష్యం వహి స్తున్నారు అని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నారని ఎన్టిపిసి మల్కాపూర్ కు చెందిన మహమ్మద్ రహీం తెలిపారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్సింగ్ కు రాజీనామా లేఖ పంపానని ఆయన పేర్కొన్నారు. తను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పదవి లో ఉన్నప్పటికీ తన గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి తనకు సమాచారం ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నప్పటికీ సరైన గుర్తింపు ఇవ్వకపోవడం తనను తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పెద్దపీట వేయడం అన్యాయమని అన్నారు.

# మున్నూరు కాపు లకునిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ ..

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**



ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చి న నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్,యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయగలరు

**జఫర్ గడ్, అక్టోబర్03, అక్షరంన్యూస్ :**
జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నక్క గట్టయ్య దాదాపు గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.గ్రామ పంచాయతీ వారు ధ్రువీకరణ చేసి మరణ ధ్రువీకరణ పత్రం కూడ జారీ చేయటం జరిగింది.మృతి చెందిన నక్క గట్టయ్య పేరు మీద కొంత వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమి తన కుమారుడు అయినా నక్క సంపత్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి తహసీల్దార్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోగా అధికారులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కావాలి అని తెలిపారు. దానికి వారు మీ సేవలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు.అదేవిదంగా నక్క గట్టయ్యకు ఒక కుమారుడు నక్క సంపత్, ఒక కూతురు పెండ్యాల సారమ్మ ఉన్నారు.వారికీ కూడ వారి తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ పొలం పైన ఎలాంటి విబేధాలు లేవు కావున తహసీల్దార్ కార్యాలయం అధికారులు స్పందించి మాకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయగలరు అని కోరుకుంటున్నాను.కుటుంబ సభ్యులుగా నిర్ధారణ చేసి సభ్యత్వ ధ్రువీకరణ ధ్రువ పత్రం మంజూరు చేయగలరని కోరుకుంటూన్నాము.

## ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం.



**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని. పవర్ హౌస్ కాలనీ, మేడిపల్లి గ్రామంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో బుదవారం రాత్రి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు, ఉత్తమ గాయని, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ విభాగాలలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలకు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగని, మహిళలందరి పండుగ బతుకమ్మ అని, అందరూ సంతోషంగా ఆడుకోవాలని, మహిళలు ఉత్సాహభరితంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బహుమతులను అందజేస్తున్నామని" అన్నారు. తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పవర్ హౌజ్ కాలనీలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి పెసరి భారతి, ద్వితీయ బహుమతి రాసూరి లక్ష్మీ, ఉత్తమ గాయనీ కందుకూరి లక్ష్మమ్మ, ఉత్తమ సంప్రదాయ అలంకరణ సీనియర్ విభాగంలో గాదం రాద, జూనియర్ విభాగంలో ఆర్.ఆద్విక లు బహుమతులు గెలుచుకున్నారు. మేడిపల్లి గ్రామంలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి గొల్లపల్లి లక్ష్మి, ద్వితీయ బహుమతి మామిడాల లత, తృతీయ బహుమతి దోనూరి జానకి లు గెలువగా, ఉత్తమ గాయనీ మడ్డి కవిత, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ సిరి మహాలక్ష్మీ లు బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు దక్కుమల్ల సరిత లక్ష్మి, మేడగోని స్వప్న గౌడ్, మడ్డి అంబిక, రమణ, పిట్టల చంద్రకళ, గొల్లపల్లి విజయ, ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కు ఘనంగా సన్మానం....!



**రాజన్న సిరిసిల్ల వేములవాడ అక్టోబర్ – 03 (అక్షరం న్యూస్):**
వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ను వేములవాడ మండల గోపా ( గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) సభ్యులు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా గోపా వేములవాడ పట్టణ అధ్యక్షుడు దూలంసంపత్ గౌడ్ మాట్లాడుతూ " నూతనంగా ఎన్నికైన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆటో కార్మికులకు అండగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలతో పాటు అనేక ఉపాధి అవకాశాలకు కల్పించే విధంగా కృషి చేయాలని, ఆటో కార్మికుల పక్షపాతిగా మంచి పేరు సంపాదించిన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కార్మికుల సమస్యల సత్వర పరిష్కార దిశగా నిరంతరం కృషి చేస్తూ భాధ్యత గా నిలబడి భరోసా నిస్తూ వారి మన్ననలను మరింత పొందాలని,గౌడ కులస్తులు ఏ రంగంలో ఉన్న వారు మరింత ముందుకు తీసుకెళ్లి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధికి తోడ్పడడమే గోపా లక్షమని" అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ ,పట్టణ కార్యదర్శి కైరి లింగయ్య గౌడ్ ,పులి రాంగోపాల్ గౌడ్ ,బాలసాని తిరుపతి గౌడ్, వస్తాద్ కృష్ణ గౌడ్, జవ్వాజి నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో విష్ణు సహస్రనామ పారాయణం..

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**



శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ కోదండ రామాలయంలో మొదటిరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం వికాస తరంగిణి భక్తులచే లలిత మరియు విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ప్రతిరోజు 5. 30 నిమిషాల నుండి 6:30 వరకు లలిత విష్ణు సహస్రనామా పారాయణం రామాలయంలో ఉంటుందని నవరాత్రుల పూజా కార్యక్రమాలు శ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ మరియు బ్రహ్మశ్రీ తాటికొండల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బాల స్వర్ణలత కి ఉత్తమ అవార్డు

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లొ మహిళా, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గోదావరిఖనికి చెందిన బాల స్వర్ణ లత కి ఉత్తమ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ గా అవార్డు దక్కింది. ఎంతో మంది వృద్ధులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నందుకు ఈ అవార్డు లభించింది. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.సీతక్క చేతుల మీదుగా బాల స్వర్ణలత కి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బాల స్వర్ణలత మాట్లాడుతూ వృద్ధులకు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.

# లాభాల్లో వాటా పంపిణీ విషయంలో కార్మికులను తప్పు దోవ పట్టించిన కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాలి

**గుర్తింపు యూనియన్ ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్.**

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




సింగరేణి లో లాభాల్లో వాటా ప్రకటన విషయం లో టిబిజికేఎస్ తో పాటు మరికొన్ని సంఘాలు వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికులను తప్పుదోవ పట్టించడం తో పాటు ఏఐటియుసి పై దుష్ప్రచారం చేశాయని, వెంటనే కార్మికుల కు క్షమాపణ చెప్పాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా 33శాతం పంపిణి విషయంలో ఏఐటియుసి అన్ని బావుల మీద కార్మికుల కు వాల్ పోస్టర్ల ద్వారా, గేట్ మీటింగ్ లలో చార్ట్ ద్వారా వివరించడం జరిగిందని, ఈ విషయంలో ఏవైనా తప్పులుంటే దేనికైనా ఏఐటియుసి సిద్ధమని, అసత్య ప్రచారాలు చేసిన కార్మిక సంఘాల నాయకులకు సవాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎప్పుడు వాస్తవాలనే వెల్లడిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి లో ఏఐటియుసి కి కార్మికుల ఆదరణ ఉంది కనుకనే ఏడుసార్లు జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో, నాలుగు సార్లు ఏఐటియుసి గెలిచిందని ఆయన అన్నారు. సింగరేణి లో రానున్న రోజుల్లో తప్పనిసరిగా స్ట్రక్చర్, జెసిసి సమావేశాలు క్రమ పద్ధతిలో జరిగే విధంగా కృషి చేస్తూ ఎన్నికల ప్రణాళికను అమలు చేసే విధంగా సమస్యలపై పోరాడుతామని ఆయన తెలిపారు. సింగరేణి లో కార్మికుల కు అలవెన్సుల (పెర్క్స్) పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా, మారుపేరుల మార్పు, డిపెండెంట్ ల యొక్క విజిలెన్స్ కేసులు,సొంత ఇంటి పథకం తదితర అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్లుగా పత్తాలేని ఐఎన్టీయూసీ ఇప్పుడు అన్ని మేమే చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఐఎన్టీయుసి నాయకులుప్రభుత్వం మాదే అని విర్రవీగేటప్పుడు సింగరేణి కి రావలసిన 33 వేల కోట్ల రూపాయలు ఎందుకు ఇప్పించడం లేదని ఆయన ప్రశ్నించారు? ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సింగరేణి లో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను ఆటంక పరచడం, కంపెనీలో రాజకీయ జోక్యం చేసుకోవడం సరైనది కాదని ఆయన విమర్శించారు, ఎమ్మెల్యేలు, ఎం.పి లు సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని మానుకోవాలని ఆయన హితవు పలికారు. గత ప్రభుత్వం ఎలా పతన మైందో గుణపాఠం నేర్చుకోక పోతే ఎలా? అని ఆయన ప్రశ్నించారు చట్టబద్ధంగా కార్మికుల ఆదరణతో ఎన్నికైన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా కంపెనీ రక్షణ కోసం,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని, అవసరమైతే చట్ట బద్ధంగా సమ్మెలు చేసి హక్కులు సాధిస్తామని, కేంద్రం లో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు ఏఐటియుసి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, మానాల శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, నేరెళ్ళ తిరుపతి , గంగారపు చెంద్రయ్య, ఆర్ రాజేశ్వరరావు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో నేత్ర దానం

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**



తెలుగుదేశం పార్టీ సీనియర్ సభ్యులు ఆర్య వైశ్య సంఘం మండల నాయకులు రాయల నారాయణరావు(47) గుండెపోటుతో ఆకస్మికంగా గురువారం ఉదయం 6 గంటలకు మృతి చెందారు. నారాయణ రావు నేత్రాలను వైరాలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు కుటుంబ సభ్యుల అంగీకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వైద్యులు నారాయణ రావు నేత్రాలను సేకరించారు ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి రాఘవరావు మిట్టపల్లి నాగి మిట్టపల్లి కిరణ్ కుమార్ వజినేపల్లి చక్రవర్తి పెనుగొండ ఉపేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం ...

**ఖమ్మం/వైరా అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**



వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీదేవి శరన్నవరాత్రు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మందిర ప్రాంగణంలో ఆకర్షణీయంగా మండపం తయారుచేసి దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు కలశ స్థాపన లక్ష్మీ గణపతి హెూమం తో మందిరంలో కార్యక్రమాలు ప్రారంభించారు . అమ్మవారు ఒక్కరోజు ఒక్కో అవతారంలో తొమ్మిది రోజులు భక్తులకు దర్శనం ఇస్తారు. మొదటిరోజు గురువారం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజునఅమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మొదటిరోజు పూజా కార్యక్రమాల్లో అమ్మవారి విగ్రహదాతులు అయిన మాదినేని దుర్గా ప్రసాద్ సునీత స్వామి దంపతులు రంగా సత్య నారాయణ వాసవి స్వామి దంపతులు పిటల మీద కూర్చొనిఅమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులచే బ్రహ్మశ్రీ రంగుభట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో కలశ స్థాపన లక్ష్మీ గణపతి హెూమంనిర్వహించారు. ప్రతి ఏటా దసరా సందర్భంగా మందిరంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రసాద్ శర్మ తెలియజేశారు మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సేకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల్లో పొదిలి కల్పన మాత మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగశ్వర రావు మిద్దె చిన్నసుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తలపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి చిట్యాల పుల్లయ్య పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 03 (అక్షరం న్యూస్):**



ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తి పుణ్యావాచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హవనం తదితర కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలితా సహస్రనామ సహిత చతుషష్టి పూజలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర గంట, కుష్మాండ, స్కంద మాత, కాత్యాయిని, కాళరాత్రి, మహాగౌరి, శ్రీ రాజరాజేశ్వరి సిద్దిదా అవతార అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు.

## భారీ మోసాన్ని విఫలం చేసిన కెనరా బ్యాంకు..

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**




ఖమ్మం నగరంలోని జుబిలిపుర కెనరా బ్యాంక్ శాఖలో ఒక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ గ్రూపులకి సంబంధించిన మెప్మ ఆర్పీ చేసిన విఫలయత్నం నివ్వెరపరిచింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం నగరంలోని కెనరా బ్యాంక్ కి గత కొన్ని రోజులక్రితం వేరే బ్యాంక్ లోని హెల్ప్ గ్రూప్ లోన్ లని టేకోవర్ చేసికొని లోన్ సౌకర్యం కల్పించాలని విన్నపాలు వచ్చాయి. బ్యాంక్ వారు నియమాలనుగుణంగా కావల్సిన పత్రాలని సమర్పించాలని సూచించారు. తదుపరి అవసరమైన పరిశీలన చేసి బ్యాంక్ లోన్ మంజూరు చేసారు. ఈ ప్రక్రియలో భాగంగా గ్రూప్ సభ్యుల ఖాతాలోకి జమ చేయవలసిన సమయంలో కెనరా బ్యాంక్ సిబ్బంది గ్రూప్ సభ్యులను విచారిస్తుండగా, గ్రూప్ లీడర్లు తమకు 20 లక్షల రుణం మంజూరు అయినట్టు మెసేజ్ వచ్చినదని కానీ వారికి 10 వేలు రూపాయలు సబ్సిడీ వచ్చింది, తిరిగి వాటిని చెల్లించవలసిన అవసరం లేదు అని మెప్మా రిసోర్స్ పర్సన్ చెప్పినట్లుగా తెలిపినట్లు గురు సభ్యులు బ్యాంక్ సిబ్బందికి తెలిపారు. తమకు ఈ లోన్ తో ఎటువంటి సంబంధం లేదని 20 లక్షల రుణం గురించి తమకు చెప్పకుండా 10000 సబ్సిడీ వస్తుందంటే మాత్రమే తాము అప్లికేషన్పై సంతకాలు పెట్టామని వారు వివరించారు. సభ్యుల సమాచారం మేరకు జరిగిన మోసపూరిత చర్యని బ్యాంక్ వారు గుర్తించి సంబంధిత మెప్మా ఖమ్మం విభాగం వారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేల భరోసా పొందారు. అటుపిమ్మట బ్యాంక్ సిబ్బంది అన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లని ఉద్దేశిస్తూ, ఏ ఊరి నుండి అయిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు ఋణాలు అవసరం ఉన్నట్లయితే బ్యాంక్ వారిని నేరుగా సంప్రదించి లబ్ధి పొందగలరని సూచించారు. ఇట్టి మోసపూరిత చర్యని సకాలంలో గుర్తించి పెద్ద మోసాన్ని కెనరా బ్యాంకు చాకచక్యంగా స్పందించి నివారించగలిగారు. సకాలంలో కెనరా బ్యాంకు స్పందించిన తీరు అద్భుతం అని చెప్పవచ్చు. బ్యాంకు ఎంత జాగ్రత్త గా కస్టమర్ సేవలు అందిస్తున్నాయి అనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు. మోసానికి పాల్పడ్డ మెప్మా రిసోర్స్ పర్సన్ పై కెనరా బ్యాంక్ చట్టపరమైన చర్యల్ని తీసుకుంటామని తెలియజేసినది.

## వెంకటరత్నం మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు...

### బి. విజయసారధి సీపీఐ జిల్లా కార్యదర్శి...



**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 3/అక్షరం న్యూస్...**

నిరుపేద ప్రజల సమస్యల పరిస్కారంకై, ప్రజల పక్షాన నిలబడి పాలక ప్రభుత్వాలతో కలబడిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కట్టేబోయిన వెంకటరత్నం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో కట్టెబోయిన వెంకటరత్నం సంస్మరణ సభ సీపీఐ శాఖ కార్యదర్శి ధూపాటి జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి మాట్లాడుతూ,వెంకటరత్నం మరణం పార్టికి తీరని లోటు అని అన్నారు. పార్టీ లో అందర్నీ మంచిగ ఉత్తేజ పరిచేవాడని అన్నారు. మచ్చ లేని మంచి మనిషి మన వెంకటరత్నం అని అన్నారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేశాడని అన్నారు. అందరికీ ఆధర్శవంతునిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,ఖమ్మం డిసిసిబి మాజి చర్మెన్ కురాకుల నాగభూషణం,న్యాయవాది మేకల సుగునారవ్,భారస నాయకులు పగడాల నాగరాజు, వేసిరెడ్డి నాగేశ్వరావు, బోడ మోహన్ కృష్ణ, బండి సత్యం, సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,కాంగ్రెస్ నాయకులు ధనీయాకుల రామారావు,గుండా వెంకట్ రెడ్డి, సిపిఎం నాయకులు ఇమ్మడి గోవిందు, నాదెండ్ల పద్మ, రాగం రమేష్,సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ నాయకులు గౌని భద్రయ్య,కుటుంబ సభ్యులు తదితరుల పాల్గోన్నారు.

## వర్గ పోరాటాలే లక్ష్యంగా పోరాటాలు చేయాలి...

### కందునూరి శ్రీనివాస్ సిపిఎం గార్ల మండల కార్యదర్శి...



**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 3/అక్షరం న్యూస్...**

వర్గ పోరాటాలే లక్ష్యంగా సిపియం పార్టీ శ్రేణులు క్షేత్ర స్దాయిలో పోరాటాలు చేయాలని సిపియం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని ముల్కనూరు గ్రామంలో జరిగిన సిపియం గ్రామ శాఖ మహసభలో పాల్గొని మాట్లాడుతూ, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఒక మనిషిని మరో మనిషి దోపిడీకి గురి చేసే సంస్కృతి పోవాలని, సమసమాజ స్థాపన కోసం పోరాడాలని అన్నారు. రైతులు,వ్యవసాయ కూలీలు,అసంఘటిత రంగా కార్మికుల పక్షాన పోరాటాలు చేయాలన్నారు.ఈ సభలో నాయకులు బి. హరి,వి. వెంకటేశ్వర్లు,ఎ. సత్యవతి,జె. సత్యం,ఎల్లయ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 3 అక్షరం న్యూస్:**

మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం సందర్శించారు.పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపూర్ రెడ్డి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 3 అక్షరం న్యూస్**

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు సందర్భంగా రాఘవపూర్ లోని రెడ్డి వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఏడిపిహెచ్వో గారు మాట్లాడుతూ వయో వృద్ధులకు పౌష్టిక ఆహారము మరియు అలవాట్లు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది శాపం కాదని ఇది మన జీవితంలో ఒక భాగం అని దీనిని అందరూ ఆనందంగా ఆనందంగా గడపాలని వారిలో ఉన్న ఒంటరితనాన్ని తొలగించేలా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు అందరికీ పరీక్షలు చేపట్టి అందరికీ మందుల పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఏడిపిహెచ్వో, డాక్టర్ రాజమౌళి పిఓ ఇన్ సిడి, డాక్టర్ మమత, ఎంవో రాఘవపూర్ ,మధుసూదన్ డిపిసి -2 ఎన్సిడి, జనరల్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న సూపర్వైజర్లు విమల తిరుపతమ్మ, ఏ ఎన్ ఎం ఆ హాదిలక్ష్మి ఆశా వర్కర్లు వృద్ధులు పాల్గొన్నారు

## తెలంగాణ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య...

### దొడ్డి కొమరయ్య పేరుతో చలనచిత్రం... చలనచిత్ర దర్శకుడు సేనాపతి...



**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 3/అక్షరం న్యూస్...**

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోసం ప్రాణాలను త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను సినిమాగా నిర్మిస్తున్నామని అన్నివర్గాల ప్రజలు సహకరించి ఈ సినిమా నిర్మాణంకు అందరు తోడ్పాలని దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకుడు యం. సేనాపతి అన్నారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రంలోని విశ్వ న్యాయవాద కార్యాలయంలో విశ్వ సమాజ వ్యవస్థాపకులు విశ్వ జంపాల అధ్యక్షతన దొడ్డి కొమరయ్య చిత్ర పరిచయ సభ నిర్వహించారు.ఈ సభలో సేనాపతి మాట్లాడుతూ, తన మరణంతో 3000 గ్రామాలను విముక్తి చేసిన వీరుడు, 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణమైన యోధుడు, గ్రామాల్లో వెట్టిచాకిరిని నిర్మూలించిన ధీరుడు, గ్రామాల్లో మతసామరస్యాన్ని నెలకొల్పిన మహావీరుడు దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకవచ్చేందుకు, ఈ సినిమా విజయవంతం అవడం కోసం మీరందరూ అన్ని రకాలుగా సహకరించాలని ఆయన కోరారు.ఎన్ని అడ్డంకులు కష్టాలు, నష్టాలు వచ్చినా ఈ సినిమా నిర్మాణాన్ని పూర్తి చేయడానికి బహుజనులందరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిచయ సభలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పానుగంటి రాధకృష్ణ, ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు మొకాళ్ళ రామచంద్రు, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, యుటిఎఫ్ గార్ల మండల బాధ్యులు మాచర్ల సుందర్, కత్తి బాలరాజు, గాయకులు సంగు నాగరాజు, ఆర్టిస్టు ఎట్టి రాము, జూనియర్ ఆర్టిస్ట్ సి ఎచ్ రవీందర్, అంకేపాక కిరణ్, బాదం రాజేష్, ఇమ్మడి వెంకన్న, ఖమ్మం జిల్లా దొడ్డి కొమురయ్య నిర్మాణ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహీం, మహబూబాబాద్ జిల్లా చైర్మన్ గుగులోతు సక్రు, ఖమ్మం జిల్లా కో కన్వీనర జయ, ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమరాజు, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సహాయ నిర్మాతగా వెనిగళ్ళవెంకటేశ్వరరావు పదివేల పెట్టుబడి తో సహాయ నిర్మాతగా చేరడం జరిగింది. దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణ గార్ల మండల కమిటి అధ్యక్షులుగా పానుగంటి రాధాకృష్ణ, కార్యదర్శిగా గిన్నారపు మురళీ తారక రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 5 రోజులలో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి

### పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి ముత్తారం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -03: అక్షరం న్యూస్**



గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన శిబిరం



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 03 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్-2024 లో భాగంగా రాగినీడు పిహెచ్ సి పరిధిలోని పెద్దపల్లి మండలంలోని కాసులపల్లి గ్రామంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలోసుఖ వ్యాధులు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ వివిధ పరీక్షలతో పాటు హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించారు అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ జి.శంకర్ స్థానిక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్ హెచ్ పి రవళి గ్రామ సెక్రెటరీ అహ్మద్ హెల్త్ అసిస్టెంట్ సదానందం ఏఎన్ఎం లు ప్రమీల రాజేశ్వరి ఆశలు జ్యోతి అనూష లలిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గాయత్రి కళాశాలలో ఘనంగా బతకమ్మ సంబరాలు




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 03 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు అంగరంగ వైభవగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థినులు బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత మరియు తెలంగాణకు ఉన్న అనుబంధాన్ని పూల యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది ఈ బతుకమ్మ సంబరాల్లో గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో అలరించారుద.

## ప్రమాదకరంగా మారిన రావి చెట్టు తొలగించాలి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 03 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గత 15 సంవత్సరాల క్రిందట రావి చెట్టు నాటగా అది అతి భారీ వృక్షంగా పెరిగి స్కూల్ భవనాల గోడల్లోకి వేర్లు వెళ్లి బిల్డింగ్స్ ను ధ్వంసం చేస్తున్నాయి అంతేకాకుండా ఆ చుట్టుపక్కల ఇళ్లను కూడా ధ్వంసం అవుతున్నాయి మరియు రాత్రి వేళల్లో కోతులకు నిలయంగా ఆ చెట్టు మారింది దీనిపై ఉన్నతాధికారుల స్పందించి వెంటనే ఆ చెట్టును తొలగించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూరుగు రాజు గౌడ్, గ్రామ ప్రజలు కోరారు.

## క్రీడలపై అవగాహన పెంచుకొని...ఆలోచనతో ఆడండి

### గెలుపు,ఓటములు సహజం -మంథని డీ.ఎల్.పీ.ఓ సతీష్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 03 అక్షరం న్యూస్:**

క్రీడలపై అవగాహన పెంచుకొని...ఆలోచనతో ఆడలని మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర.సతీష్ అన్నారు. గురువారం సెంటినరీ కాలనీలో జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో అండర్- 16 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. క్రీడలు ఆడే చిన్నారులు పోటీ తత్వం పెంచుకోవాలని ఈర్ష, ద్వేషాలను వదిలివేయాలని ఆయన కోరారు. గెలుపు ఓటములను పట్టించుకోవదని, వాటిని సహజంగా తీసుకోవాలని సూచించారు. అయినప్పటికీ గెలుపు కోసం పోరాటం చేయాలని... పోరాటంలో నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ, గోదావరిఖని కృష్ణవేణి పాఠశాల జట్లు పోటీపడ్డాయి.టీ-20 క్రికెట్ పోటీలను దసరా సెలవుల సందర్భంగా రత్నాపూర్ గ్రామానికి చెందిన పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు శుక్రవారం ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీఓ దేవరకొండ ఉమేష్,మాజీ వార్డ్ మెంబర్ తన్నీరు. ప్రదీప్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య పోరాట చరిత్ర అజరామరం

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం పినపాక గ్రామంలో కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య 37 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని పిచ్చయ్య స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ నల్లమోతు పిచ్చయ్య తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, బడుగు బలహీనవర్గాలకు అండగా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు.ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే వెక్తిగా చరిత్రం లో నిలిచారు అని అన్నారు.పార్టీ లో అనేక హెూదాలలో ఉన్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడిగా అనేక పదువులు అనుభవించడని ఆయన చరిత్ర నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహరావు , తాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దోజు శ్రావణ్ చారి, రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహ రావు, నాయకులు పటన్ మధర్ ఖాన్, తమ్మారపు వెంకటేశ్వర్లు , రాయప్పా, సత్యనారాయణ, పవన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయింది...

## ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు...




**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్ 3/అక్షరం న్యూస్...**

కట్టే బోయిన వెంకటరత్నం మరణంతో ఆత్మీయుడిని, మంచి నాయకున్ని కోల్పోయామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు.ఇటీవల యాక్సిడెంట్ లో సిపిఐ పార్టీ నాయకులు వెంకటరత్నం మృతి చెందగా గార్ల మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో నిర్వహించిన సంస్మరణ సభలో ధనియాకుల రామారావు పాల్గొని మాట్లాడారు. మంచి వ్యక్తిత్వం, నడవడిక, పట్టుదల కలిగిన నాయకుడు అని కొనియాడారు. గ్రామంలో అందరినీ కలుపుకొనిపోతూ సిపిఐ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఈయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం వెంకటరత్నం కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను

## పరిష్కరించాలి... కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...





**మహబూబాబాద్ /మహబూబాబాద్ /అక్టోబర్ 3/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల వారీగా పరిశీలించి ఇలాంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇరిగేషన్ శాఖ వారు ఎఫ్ టీ ఎల్, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాలా, తదితర భూములను, పరిశీలించాలని, మున్సిపల్ పంచాయతీ సిబ్బంది డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్ పరంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు జాయింట్ సర్వే బృందం ముందస్తు సమాచారం తెలిపి క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అందుకుగాను ఎల్ వన్, ఎల్ టు, బృందాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్ తొర్రూర్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు, డిపిఓ హరిప్రసాద్, డిటిసిపి సాయిరాం, తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీ ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎక్సలెన్స్ అవార్డుకు

## డా.భాస్కర్ పవార్ ఎంపిక

**జనగామ జిల్లా/ రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 03 :**



యునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ అండ్ కల్చర్ మలేషియన్ (యుహెచ్ఎసి) సంస్థ నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకి, అంతర్జాతీయ ఎక్సలెన్స్ అవార్డుకి తెలంగాణ రాష్ట్రం నుండి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ డాక్టర్ వాంకుడోత్ భాస్కర్ పవార్ ను ఎంపిక చేసినట్లు యుహెచ్ఎసి మలేషియన్ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో చేస్తున్నటువంటి సామాజిక సేవలు, కన్స్యూమర్ రైట్స్, ప్రచారాలు, అవగాహన సదస్సులు, బాడీ బిల్డింగ్, స్టంట్స్, తైకొండో వంటి మార్షల్ అర్ట్స్, మల్టీ వరల్డ్ రికార్డు హెూల్డర్ గాను, విద్యార్థి రాజకీయాలకు ప్రభావితం చేసేలా, అప్పటి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సంస్కృతి, సంప్రదాయ, కళలు, బంజారా సంస్కృతి, సంప్రదాయం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అన్ని రంగాలలో దాదాపుగా వందకి పైగా అవార్డులు పొందారు. ఈసేవలను గుర్తించి మలేషియన్ డేలీగట్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుకి ఎంపిక చేశారు. ఈనెల 5 తేదీన థాయిలాండ్ లో యునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ అండ్ కల్చర్ నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొని పైఅంశాల మీద ప్రసంగించి ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ను అందుకోనున్నారు. ఈఎంపికకు కృషి చేసిన మలేషియన్ ప్రతినిధులు, ఎన్సీఆర్సీ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎంవిఎల్ నాగేశ్వరావు, ఎన్సీఆర్సీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలామాస శ్రీకాంత్ గౌడ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

# అసంఘటితరంగా కాంట్రాక్ట్ కార్మికులకు

# కనీస వేతనం 26,000 నిర్ణయించాలి

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



అసంఘటిత రంగ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం 26000/- రూ నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ముత్యంరావు, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్టిపిసి ప్రాజెక్టు గేట్ 2 వద్ద సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అసంఘటిత రంగ కార్మికులకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించాలని, కానీ గత 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెంచకుండా కార్మికలోకానికి ద్రోహం చేసిందని, జీవో నెంబర్ 22 డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్ చేయకుండా తొక్కి పెట్టారని, హైకోర్టు తీర్పును కూడా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు.నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గతంలో పెండింగ్లో ఉన్న 73 జీవోలను సవరించినట్లు చూపి,పాత వేతనాన్ని నిర్ణయిస్తూ జీవోలు విడుదల చేసి తెలంగాణలోని కోటి మంది కార్మికులకు ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించారు.జీవో నంబర్లు మార్చి కొత్త సీసాలో పాత సార చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గమైన చర్య అని, వెంటనే కనీస వేతనం 26,000 /-రూ నిర్ణయించి జీవో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్టిపిసి యాజమాన్యం జేఏసీ సంఘాలతో చట్ట ప్రకారం చేసుకున్న అగ్రిమెంట్ ను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని,మెడికల్ టెస్టులు, సేఫ్టీ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని మానుకొని,వెంటనే అగ్రిమెంట్ ప్రకారం సీనియర్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమోషన్, అలవెన్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనాలు, డిమాండ్ల సాధన కోరకు సెప్టెంబర్ 30న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గేట్ మీటింగ్లో యూనియన్ నాయకులు ఏం రామాచారి,దండ రాఘవరెడ్డి, ఎండి యాకుబ్, కే రాజకుమార్, టి రవీందర్, ఎండి షమీం, ఏ చంద్రమౌళి, మల్లేష్, వెంకన్న, భాస్కర్, శ్రీనివాస్, మహేందర్, రాజయ్య, కనకయ్య , విజయ్,మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**




రామగుండం మండలంలోని పాములపెట్ మరియు విల్లేజి రామగుండం లో వివిధ అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ . శంకుస్థాపన చేశారు.లిరామగుండం లో 375 మీటర్ల పొడవు సీసీ రోడ్డు కోసం 17.5 లక్షల పనులకు ఆర్వో ప్లాంట్ కోసం 10 లక్షల రూపాయల పనులకు బయో టాయిలెట్స్ పనుల కోసం 4 లక్షల రూపాయల తో నిర్మించనున్నారు.ఓపెన్ జిమ్ మరియు పార్క్ కోసం 15.6 లక్షల పనులకు శంకుస్థాపన చేశారుపాఠశాల ఆధునీకరణ పనుల కోసం 8 లక్షల రూపాయల ను కేటాయించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలిమొత్తం 55.1 లక్షల రూపాయలు రెమెడియాషన్ ప్లాన్ మరియు నేచురల్ కమ్యూనిటీ ఆగ్మెంటేషన్ ఎనివిరోన్మెంట్ నిధులు 4 కోట్ల నుండి ఈ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తెలియజేయడం జరిగిందిలిమన రామగుండం లో మనం 1లి800 విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం 8 వేల కోట్ల రూపాయల తోశంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాంఅదేవిధంగా గోదావరి ఖనిలో 500 ల కోట్ల తో మరో విద్యుత్ కేంద్రానికి సైతం శంకుస్థాపన చేయడం జరిగిందిఇంత తక్కువ సమయంలో నే రామగుండం అభివృద్ధి కోసం నేను అడుగగానే నిధులు కేటాయించిన తెలంగాణ ముఖ్యమంత్రి కి , అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కి, మన ముందు ఉండి మనకు అండదండలు అందిస్తున్న మన ఐటీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కి , తెలంగాణ మంత్రులకు ఈ సందర్భంగా నా రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఎన్టిపిసి భూ నిర్వాసిత గ్రామాలలో గురువారం రామగుండం శాసనసభ్యులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రామగుండం ఎన్టిపిసి మేడిపల్లి విలేజ్ కమ్యూనిటీ హాల్ 35 లక్షలతో ప్రారంభోత్సవం మరియు సిసి రోడ్ 17 లక్షలతో మరియు ఆరో ప్లాంట్ పది లక్షలతో టాయిలెట్స్ నాలుగు లక్షలతో ఓపెన్ జిమ్ విత్ పార్క్ 15 లక్షలతో స్కూల్ రెన్యువేషన్ 8 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. లిసింగరేణి రెవిడేషన్ ప్లాన్ మరియు నాచురల్ కమ్యూనిటీ అగ్రిమెంటేషన్ ప్లాన్ ఎన్విరాన్మెంట్ నాలుగు కోట్ల నిధుల నుండి సీసీ రోడ్డు కోసం : 50 లక్షలు ప్లాంట్ : 10 లక్షలులిదబయో టాయిలెట్స్ : 4 లక్షలు మల్కాపూర్ విలేజ్ 375 పొడవు గల సిసి రోడ్ : 17.5 లక్షలుప్లాంట్ 10 లక్షలు మరియు %దీ×ూ% టాయిలెట్స్ 4 లక్షలు ఓపెన్ జిమ్ మరియు పార్క్: 15.6 లక్షలతో–లిస్కూల్ ఆధునీకరణ8.0 లక్షలు అదేవిధంగా లిమేడిపల్లి విలేజ్ కమ్యూనిటీ హాల్ 35 లక్షలతొలిప్రారంభోత్సవ కార్య కార్యక్రమం సిసి రోడ్ 17.5 లక్షలతో ప్లాంట్ 10 లక్షలతో టాయిలెట్స్ నాలుగు లక్షలతో ఓపెన్ జిమ్ మరియు పార్క్ 15.6 లక్షలతో స్కూల్ రెన్యువేషన్ 8.0 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగిందిరామగుండం పరిశ్రామిక ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వలన రామగుండంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అలాగే ప్లాట్ నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు మూడింటి సామాగ్రి అన్ని రామగుండం పరిసర ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయని అటు నీరుగాని ఇటు బొగ్గు గాని రాబోయే వంద సంవత్సరాల వరకు అందుబాటులో పుష్కలమైన వనరులు ఉంటాయని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్లాంటు ఏర్పాటు నిర్లక్ష్యానికి గురైంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.లిఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ కార్పొరేటర్ కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి అసిఫ్ పాషా కిషన్ రెడ్డి భరత్ గౌడ్ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ కార్పొరేటర్లు,, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ప్రజలు పాల్గొన్నారులి

# వైశ్య సంఘ ఎన్నికలలో ఎర్ర శ్రీనివాస్ విశ్రుత ప్రచారం...!



**ఎర్ర శ్రీనివాస్ దే విజయం అని విశ్లేషకుల అంచనా.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ – 03 (అక్షరం న్యూస్):**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా బరిలో ఉన్న ఎర్ర శ్రీనివాస్ పట్టణంలోని మార్కెట్ ఏరియా, జాతర గ్రౌండ్, టెంపుల్ ఏరియాలో ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఇంటింటి ప్రచారం విశ్రుతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బరిలో ఉన్న ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు కాకుండా ఎప్పుడు ప్రజలలో వుండే నన్ను గెలిపించమని ఓటర్లను అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించగా ప్రతి కుటుంబం నుండి వైశ్య సోదర సోదరీమణులు విజయం మీదే అంటూ హామీ ఇస్తున్నారని అన్నారు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో పట్టణ అధ్యక్షుడిగా బరిలో ఉంటున్నానని గతంలో కూడా సంఘ అభివృద్ధికి విశేష సేవ చేశానని అర్ధరాత్రి అపరాత్రి అని తేడా లేకుండా మన సంఘ సభ్యుల సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడానికి ఛాయాశక్తుల కృషి చేస్తానని ప్రతి ఒక్క ఆర్యవైశ్య సంఘ సభ్యులు నన్ను మీ కుటుంబ సభ్యుడిగా భావించి గెలిపిస్తే మీకు ఒక సోదరుడుగా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని సంఘంను అభివృద్ధి చేస్తూ బలోపేతం చేస్తానని తెలిపారు. అంతేకాకుండా ప్రతి పేద వైశ్య కుటుంబాలకు తనవంతుగా సహాయం చేసి ఆదుకుంటానన్నారు.

# నేడు గాయత్రి మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 03/ అక్షరం న్యూస్**

: మణికొండలోని నెక్నాంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో గాయత్రి మాత ఆలయంలో జరుగబోయే మహత్తర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు గాయత్రి మాత ఆలయ కమిటీ అధ్యక్షులు బి. ఉపేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు గాయత్రి మాత విశ్వజ్ఞానం, పవిత్రత, సత్యం యొక్క ప్రతీకగా పూజించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. మణికొండ నెక్నాంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలోని గాయత్రి మాత ఆలయానికి రావాలని కోరారు.




# రెండో రోజూ నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. నగదు లభ్యతను తగ్గించేందుకు ఆర్‌బీఐ ఇంక్రిమెంటల్ సీఆర్ఆర్‌ను 10 శాతానికి చేర్చడం, ద్రవ్యోల్బణ అంచనాలు పెంచడం వంటి చర్యలు నష్టానికి కారణమయ్యాయి.ప్రధానంగా ఫైనాన్షియల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం మళ్లీ పెరగడంతో ఇవాళ ఆసియా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. వెరసి ఈ వారంతంలో మార్కెట్ సూచీలు నష్టపోయాయి.ఉదయం 65,727.80 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 65,274.61 కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 365.53 పాయింట్ల నష్టంతో 65,322.65 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 114.80 పాయింట్లు కోల్పోయి 19,428.30 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.87గా ఉంది.సెన్సెక్స్ 30లో 9 షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.

ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, రిలయన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు రాణించగా.. ఫార్మా, ఎఫ్ఎంసీజీ బ్యాఅంక్, ఆటో, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల సూచీలు నష్టపోయాయి.రాణించిన ఎల్ఐసీ: తొలి త్రైమాసిక ఫలితాల్లో రూ.9,544 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన నేపథ్యంలో ఎల్ఐసీ షేర్లు శుక్రవారం రాణించాయి. ఉదయం ఓ దశలో 6 శాతం మేర లాభపడిన షేర్లు.. చివరికి 2.85% లాభంతో 660.00 వద్ద ముగిశాయి.తగ్గిన అపోలో లాభం: అపోలో హాస్పిటల్స్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 47 శాతం క్షీణించి రూ.167 కోట్లుగా (పన్ను అనంతరం) నమోదైంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.317 కోట్లు ప్రకటించడం గమనార్హం. ఆదాయం 16 శాతం మేర వృద్ధి చెంది 4,418 కోట్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో అపోలో హాస్పిటల్స్ షేర్లు బీఎస్ఈలో 0.32 శాతం క్షీణించి రూ.4,905.05 వద్ద ముగిశాయి.

# వ్యక్తిగత రుణమా? ఈ విషయాలు తెలుసుకోండి..




చాలా మంది ఏదో సందర్భంలో చేబదుళ్లు తీసుకునే ఉంటారు. ఒకప్పుడు ఈ రుణాలను ప్రైవేటుగా పరిచయమున్న వ్యక్తుల నుంచి తీసుకునేవారు.ఇప్పుడు బ్యాంకులే ఆ పనిచేస్తున్నాయి. తమ ఖాతాదారులకు వ్యక్తిగత రుణాలు ఇవ్వడంలో ముందుంటున్నాయి. కొన్ని బ్యాంకులయితే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్నవారికి %ూతీవ-ూజూజూతీశీజవస% రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఒకవేళ మీరూ వ్యక్తిగత రుణం కోసం చూస్తుంటే.. ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.

### రుణం సులభంగా

కారు, గృహ రుణంలా కాకుండా వ్యక్తిగత రుణం పొందడానికి రుణగ్రహీత బ్యాంకుకు ఎలాంటి సెక్యూరిటీ, పూచీకత్తును అందించాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత రుణం పొందేందుకు.. కారు రుణం లేదా ఇంటి రుణం వంటి ఇతర రుణాలతో పోలిస్తే చాలా తక్కువ డాక్యుమెంటేషన్ అవసరం పడుతుంది. ఈ రుణం దరఖాస్తు చేయడం, పొందడం కూడా సులభమే.మీరు వ్యక్తిగత రుణం తీసుకోవాలని నిర్ణయించుకునే ముందు, మీ అవసరాన్ని అంచనా వేయండి. ప్రతి రుణం నెలవారీ ఈఎంఐలను కలిగి ఉంటుంది. అంటే మీ భవిష్యత్తు బడ్జెట్‌లో వడ్డీతో పాటు ఈ రుణం అదనపు వ్యయం అవుతుంది. మీరు తీసుకుంటున్న రుణం ఉత్పాదక ప్రయోజనం కోసమేనా? కాదా? అని చూసుకోండి. ఈ రోజుల్లో చాలా మందికి క్రెడిట్ కార్డులు ఉంటున్నాయి. దీంతో ప్రతినెలా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యక్తిగత రుణం కూడా దానికి తోడయితే మరింత అప్పుల్లోకి వెళతారు. కాబట్టి వ్యక్తిగత రుణ డబ్బును మంచి ప్రయోజనం కోసమే ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవాలి.వ్యక్తిగత రుణ ఆఫర్‌తో మిమ్మల్ని సంప్రదించే మొదటి బ్యాంకునే గుడ్డిగా అనుసరించొద్దు. మీరు బ్యాంకు నుంచి రుణం తీసుకునే ముందు, అందుబాటులో ఉన్న అన్ని రుణ సంస్థలు అందించే రుణాల వివరాలను పరిశోధించండి. మెరుగైన నిబంధనలతో వ్యక్తిగత రుణంపై తక్కువ వడ్డీ రేటుకు రుణం అందించే బ్యాంకును సంప్రదించండి. అలాగే, మీరు ఎంచుకున్న రుణం మీ అవసరాలకు సరిపోయేలా చూసుకోండి.రుణగ్రహీత మెరుగైన క్రెడిట్ స్కోరు.. వ్యక్తిగత రుణాన్ని తక్కువ వడ్డీకి పొందడానికి అవకాశాన్ని సృష్టిస్తుంది. సరైన స్కోరు లేనిపక్షంలో రుణం వచ్చే అవకాశం కోల్పోతారు. ఇది అసురక్షిత రుణం కాబట్టి, రుణ సంస్థకు రిస్క్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందుచేత, బ్యాంకులు ఎక్కువ క్రెడిట్ స్కోరు కలిగి ఉన్న దరఖాస్తుదారులకు అనుకూలంగా ఉంటారు. మెరుగైన క్రెడిట్ స్కోరు కలిగి ఉన్న రుణగ్రహీతలు రీపేమెంట్ సామర్థ్యంలో కూడా మెరుగ్గా ఉంటారని రుణ సంస్థలు నమ్ముతాయి. 750, అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోరు మీకు తక్కువ వడ్డీ రేటు, మంచి నిబంధనలతో వ్యక్తిగత రుణాన్ని పొందే మంచి అవకాశాన్ని అందిస్తుంది.తక్కువ క్రెడిట్ స్కోరు రీపేమెంట్ సామర్థ్యంలో రుణగ్రహీత హిస్టరీని సూచిస్తుంది. తక్కువ క్రెడిట్ స్కోరుతో ఏదైన రుణ సంస్థలో రుణాన్ని పొందినప్పటికీ, అధిక వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. రుణం కూడా ధరఖాస్తు చేసినదాని కంటే తక్కువ మొత్తమే మంజూరవుతుంది. పైగా రుణ నిబంధనలు కూడా కఠినంగానే ఉంటాయి. అందుచేత తక్కువ క్రెడిట్ స్కోరు అనేది రుణగ్రహీతలకు ఎర్ర జెండా లాంటిదని చెప్పొచ్చు.

### వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు

వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు.. ఇతర రుణాలతో పోలిస్తే ఎక్కువే అని చెప్పొచ్చు. ఈ అధిక వడ్డీ రేట్లు ఉండడం కారణమేమిటంటే ఈ రుణాలకు తాకట్టు, పూచీకత్తు అవసరం లేదు. ఈ రుణం తీసుకునే ముందు అనేక రుణసంస్థలతో పోల్చి చూసుకోవాలి. దీంతో ఏ రుణసంస్థ మీకు అనుకూలమైన నిబంధనలతో పాటు, తక్కువ వడ్డీ రేటును అందిస్తున్నదో తెలుసుకోవచ్చు. ఉదాహరణకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మెరుగైన క్రెడిట్ స్కోరు ఉన్న రుణగ్రహీతలకు 9.25% కనిష్ఠ వడ్డీని వసూలు చేస్తుండంగా, ఇండస్ ఇండ్ బ్యాంకు రుణగ్రహీత క్రెడిట్ స్కోరును బట్టి 10.49-26.5% కనిష్ఠ, గరిష్ఠ వడ్డీ రేట్లను వసూలు చేస్తుంది. చాలా బ్యాంకులు ప్రాసెసింగ్ ఫీజులను 1-3% వరకు వసూలు చేస్తున్నాయి. అయితే, కరూర్ వైశ్యా బ్యాంకు అత్యల్పంగా 0.30% నుంచి ప్రాసెసింగ్ ఫీజులను వసూలు చేస్తుంది. ఈ విధంగా మీరు అనుకూలమైన నిబంధనలతో పాటు ఏ రుణ సంస్థ తక్కువ వడ్డీ రేటును, ప్రాసెసింగ్ ఫీజును వసూలు చేస్తున్నదో తెలుసుకోవాలి.వ్యక్తిగత రుణాన్ని దరఖాస్తు చేసే ముందు, మీరు దానికి అర్హులా కాదా అని తెలుసుకోవడానికి బ్యాంకులను సంప్రదించండి. ముఖ్యంగా ఉపాధిపరంగా వ్యక్తిగత రుణాన్ని ఆమోదించేటప్పుడు రుణ సంస్థలు చూసే ముఖ్యమైన నిబంధనలలో ఆదాయం ఒకటి. ఎందుకంటే రుణగ్రహీత రుణాన్ని తిరిగి చెల్లించగలడా లేదా అనే దానికి రుణగ్రహీత ఆర్జించే ఆదాయమే సూచిక. ఉదాహరణకు క్రెడిట్ స్కోరును బట్టి, నెలకు రూ.15 వేలు ఆర్జించేవారు కూడా ఈ వ్యక్తిగత రుణాన్ని పొందడానికి కొన్ని బ్యాంకులు అంగీకరిస్తున్నాయి. అధికాదాయం, క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్న ఖాతాదారులకు ప్రైవేటు బ్యాంకులు అత్యధికంగా రూ.50 లక్షల వరకు కూడా వ్యక్తిగత రుణాన్ని అందిస్తున్నాయి.కొంత మంది రుణగ్రహీతలు గడువుకు ముందే బకాయి మొత్తాన్ని ఒకేసారి చెల్లించడానికి సిద్ధపడుతుంటారు. రుణగ్రహీతల వద్ద మిగులు నిధులు ఉన్నప్పుడు ఈ రుణాన్ని ముందుగానే తీర్చి వేయడం మంచిదే. దీని వల్ల రుణానికి చెల్లించే వడ్డీ భారాన్ని తప్పించుకోవచ్చు. చాలా రుణ సంస్థలు ఈ ముందస్తు చెల్లింపులను ప్రీ-క్లోజర్ ఛార్జీలను తీసుకుని అంగీకరిస్తాయి. ఈ ఛార్జీలు బ్యాంకును బట్టి మారుతూ ఉంటాయి. ప్రీ-క్లోజర్ ఛార్జీలు మిగిలి ఉన్న రుణ కాలవ్యవధిని బట్టి ఉంటాయి. మిగిలి ఉన్న రుణ బకాయిలో 2-4% వరకు ఛార్జీలను బ్యాంకులు వసూలు చేస్తున్నాయి.

### ఎక్కువసార్లు దరఖాస్తు

వ్యక్తిగత రుణాన్ని దరఖాస్తు చేసేటప్పుడు తక్కువ వ్యవధిలో రుణం కోసం అనేక రుణసంస్థలకు అనేక సార్లు దరఖాస్తు చేయడం మంచిది కాదు. మీరు రుణం గురించి దరఖాస్తు చేసిన ప్రతిసారీ మీ 'పాన్' నంబర్‌ను నమోదు చేస్తారు. దీనివల్ల మీరు రుణ దరఖాస్తు ఎన్నిసార్లు చేశారో అనే విషయం మిగతా రుణసంస్థలకు కూడా తెలుస్తుంది. దీంతో అన్ని రుణ సంస్థలు మీరు రుణంపై చాలా ఆసక్తితో ఉన్నారని తెలుసుకుంటారు. మీరు రుణం తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని రుణ సంస్థలు భావిస్తాయి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మీ పేలవమైన క్రెడిట్ స్కోరు కారణంగా రుణ దరఖాస్తును రుణ సంస్థ తిరస్కరించినట్లయితే, మీరు మళ్లీ రుణం కోసం దరఖాస్తు చేయడానికి కనీసం 6 నెలలు వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.చివరిగా: ఈ 6 నెలల్లో స్కోరును మెరుగుపరుచుకోవడానికి, బాకీ ఉన్న చెల్లింపులను తీర్చేయడానికి ప్రయత్నించండి. కాబట్టి, తక్కువ సమయంలో ఎక్కువ సార్లు రుణ దరఖాస్తు చేయడం మంచిది కాదు.

# విదేశాలకు కొబ్బరిపాలు ఎగుమతి చేస్తున్నా..



సాధించగలమా అంటూ కూర్చోక.. వచ్చిన అవకాశాలను అందుకుంటే ఏదైనా సాధించొచ్చని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారామె. అదే ఆమెను ఉద్యోగిని నుంచి వ్యాపారవేత్తగా మార్చింది. విదేశాలకూ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన సుమీలా జయరాజ్ మనోగతమిది.మాది కేరళలోని చావక్కడ్. లిటరేచర్‌లో పీజీ చేశాక వివాహమైంది. మావారు ముంబయిలో ఉద్యోగం చేస్తుండటంతో అక్కడికెళ్లా. కవలపిల్లలకు తల్లినయ్యా. ఆరేళ్లకు మావారు ఉద్యోగరీత్యా విదేశాలకెళ్లడంతో పిల్లలతో కేరళ వచ్చా. ఖాళీగా ఉండలేక ఎక్స్‌ట్రా వర్జిన్ కొబ్బరి నూనె తయారుచేసే ఓ ప్రైవేటు సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా చేరా. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో ఈ సంస్థ పనిచేసేది. వినియోగదారుల నుంచి ఆర్డర్లు తీసుకొనే బాధ్యత నాదే. ప్రపంచ నలుమూలల నుంచి ఆర్డర్లు వచ్చేవి. ఓసారి లండన్, అమెరికా నుంచి పెద్ద ఆర్డరు రావడం చూసి ఆశ్చర్యపోయా. మూడేళ్ల అనుభవంతో దేశవిదేశాల్లో ఈ నూనెకు ఉన్న డిమాండ్ అర్థమై, సొంతంగా తయారు చేయాలనుకున్నా.శుద్ధ కొబ్బరినూనెతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అధ్యయనం చేశా. దీనిలో భాగంగా తిరువనంతపురం క్యాన్సర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ ఆంకాలజిస్ట్‌ను కలిశా. అక్కడి 72 మంది క్యాన్సర్ బాధిత చిన్నారులకు కీమోథెరపీ చేసినప్పుడు కలిగే నోటి అల్సర్‌కు ఔషధంలా దీన్ని వాడుతున్నట్లు తెలిసింది. ఇలా బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని తెలిశాక ఉద్యోగానికి రాజీనామా చేసి 2012లో 'గ్రీన్ నట్ ఇంటర్నేషనల్' ప్రారంభించా. మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్‌టీఆర్ఐ)లో శిక్షణ తీసుకొని, ఇంటి ఆవరణలో ఇద్దరు మహిళల సాయంతో తయారీ మొదలుపెట్టా. స్థానికంగా చిన్నచిన్న డెలివరీలు ఇచ్చేదాన్ని. ఒక కో ఆపరేటివ్ సంస్థ అధికారి మా యూనిట్‌కొచ్చి వారి బ్రాండ్ పేరుతో విక్రయిస్తామని అడిగితే సరేనన్నా. ఏడాదికల్లా ఆర్డర్లు పెరిగాయి. దీంతో ఒక పెద్ద యూనిట్ అద్దెకు తీసుకొని 2021లో సొంతంగా 'గ్రీనౌరా' బ్రాండ్ ప్రారంభించా. శిక్షణ తీసుకొని రెండేళ్లలోనే కొబ్బరి నూనె, పాలు, పొడి, చట్నీ, కోకోనట్ వాటర్ వెనిగర్, హెయిర్ క్రీం, ఊరగాయ వంటి పదికిపైగా ఉత్పత్తులు తయారు చేస్తున్నా. ఇది రూ.1.8 కోట్ల ప్రాజెక్టు. వ్యాపారాభివృద్ధిలో సవాళ్లూ ఉన్నాయి. పెట్టుబడి, మెషినరీ కొనుగోళ్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగా. చివరకు రూ.70 లక్షల రుణం దొరికింది. కొవిడ్‌లో పూర్తిగా యూనిట్‌ను మూసేయాల్సి వచ్చింది. అయినా సిబ్బందికి జీతాలిచ్చా. ఏడాది తర్వాత తిరిగి ప్రారంభించా. ఫుడ్ సేఫ్టీతోపాటు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందాం. ఉత్పత్తులకు కావాల్సిన కొబ్బరి కాయలను స్థానిక రైతుల నుంచి తీసుకుంటాం. మా ఉత్పత్తులు దేశవ్యాప్తంగా సూపర్ మార్కెట్లలో, ఈ కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా విక్రయిస్తున్నాం. లండన్, న్యూజీలాండ్, మలేసియా, సింగపూర్‌కూ ఎగుమతి చేస్తున్నాం. 50 కుటుంబాలకు ఉపాధినిస్తున్నా. కేరళ ప్రభుత్వం నుంచి 'ఉత్తమ వ్యాపారవేత్త', 'బెస్ట్ ఎంటర్‌ప్రైజ్', 'బెస్ట్ ఉమన్ మేనేజ్డ్ ఎంటర్‌ప్రైజ్' వంటి పురస్కారాలు అందుకున్నా. ఇవన్నీ భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులు తయారు చేయాలనే స్ఫూర్తినిచ్చేవే.

# భద్రంగా ఉండాలంటే...

సౌకర్యమో, అవసరమో ఇప్పుడు ప్రతి వంటింట్లోనూ ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరిగింది. వీటిని శుభ్రం చేయడంలో కాస్త తేడా వచ్చినా ప్రమాదాలకు గురవుతుంటారు.అలా కాకుడదంటే...కుక్కర్: ఇటీవలి కాలంలో అంతా ఎలక్ట్రిక్ కుక్కర్‌ల్లో అన్నం వండేవారే. వర్షాకాలం రాగానే దీని కండిషన్‌ని ఓ సారి చెక్ చేయడం మంచిది. గిన్నెని కుక్కర్‌లో పెట్టే ముందు అడుగు భాగంలో నీళ్లు లేకుండా చూసుకోవాలి.

లేదంటే షాక్ తగలొచ్చు. మరకలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉంటే కొత్తదానిలా మెరిసిపోతుంది.మిక్సీ/గ్రైండర్: వీటితో పనయ్యాక గిన్నెల్లో వేణ్నీళ్లు, కాస్త బేకింగ్ సోడా వేసి ఓ పది నిమిషాలాగి శుభ్రం చేయండి. పొడి వస్త్రంతో తుడిచాకే మరోసారి వాడండి. తడిగా ఉన్న వాటిని మిక్సీలో నేరుగా పెట్టొద్దు. చాలామంది ప్లగ్ పెట్టి ఉంచి.. గిన్నెలు అమర్చుతుంటారు. ఇలా చేయడం వల్ల షాక్ కొట్టొచ్చు.

అంతేకాదు పూర్తిగా మోటారు ఆగాకే గిన్నెను తీయాలి.ఇస్త్రీ పెట్టె: నేల, ఇనుప మంచాల మీద ఇస్త్రీ చేయకపోవడం మేలు. ప్లగ్ పెట్టకుండా ఇస్త్రీ పెట్టెకు నీళ్ల డబ్బా అమర్చాలి. తీగలు ఊడిపోయినప్పుడు తాత్కాలికంగా ముడి వేసి చాలామంది వాడుతుంటారు. ఇది క్షేమం కాదు. ఎప్పటికప్పుడు బాగు చేయించుకోవాలి. పనయ్యాక వేడి పూర్తిగా తగ్గిన తర్వాతే లోపల పెట్టాలి.ఓవెన్: పదార్థాన్ని బట్టి గిన్నె పరిమాణం ఉండాలి. దీన్ని వారానికోసారైనా శుభ్రం చేయాలి. ఒక గిన్నెలో నీళ్లు పోసి అందులో చెంచా బేకింగ్ సోడా వేసి మరగనివ్వాలి. ఐదునిమిషాల తర్వాత ఆ ఆవిరంతా లోపలి గోడలకు పడుతుంది. అప్పుడు పొడి వస్త్రంతో తుడిచేస్తే సరి.



# సమస్యలొస్తాయ్ జాగ్రత్త..

ఫ్యాషన్, సౌకర్యం, శ్రద్ధ... పేరుతో నిత్యం మనం చేసే కొన్ని పనుల వల్ల కొత్త సమస్యలు ఎదురుకావొచ్చు. హాని కూడా కలగొచ్చు.అవేంటో చూడండి.. ఎండ, కాలుష్యం నుంచి రక్షణగా కట్టుకునే స్కార్ఫ్‌వల్ల జుట్టు రాలడం, మొటిమలు వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. దుమ్ము, ధూళి నుంచి రక్షణగా వాడే సాక్సులు, గ్లవుజులను ఎక్కువ సమయం ఉంచుకోవడం, పదేపదే వాడటం చేయకూడదు. ఇన్‌ఫెక్షన్లకు దారి తీస్తాయి. ఒంటికి అతుక్కుపోయే లెగ్గింగ్స్, జెగ్గింగ్స్ వంటి వాటిని ఎక్కువ సమయం వేసుకుంటున్నారా?చర్మానికి గాలి తగలదు. అలర్జీలు ఇబ్బందిపెడతాయి. వీలైతే తక్కువ సమయం వాడేందుకు ప్రయత్నించండి. ఎప్పుడూ చెప్పులేసుకొని తిరగటం వల్ల పాదాలు మరీ సున్నితంగా మారతాయి. గార్డెన్‌లో అయినా సరే కాసేపు చెప్పులేసుకోకుండా నడిచి చూడండి. ఒత్తిడి తగ్గి, రక్త సరఫరా మెరుగుపడుతుంది. ఉదయం వేసుకున్న మేకప్ తీయకుండా పడుకోవద్దు. తలకి పెట్టుకునే పిన్నులు, రబ్బరు బ్యాండ్లతో జుట్టు బిగుతుగా ఉంటుంది. అప్పటికవి అందంగానే ఉన్నా భవిష్యత్తులో జుట్టు ఎక్కువగా రాలుతుంది. బిగుతైన బ్రాలు వాడటం వల్ల క్యాన్సర్లు వస్తున్నట్లు వివిధ అధ్యయనాల్లో తేలింది. నిద్రపోయే ముందు వాటిని తీసేయడం మర్చిపోకండి.

ఫ్యాషన్ యాక్సెసరీస్ వాడే విధానంలో తెలిసీ, తెలియక తప్పులు జరిగితే అవి మన శరీరానికి అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. అందుకే కొత్త వస్తువులు వాడేప్పుడు వాటి ప్రయోజనాలు, దుష్ఫలితాలను తప్పనిసరిగా తెలుసుకోండి.



# వైభవంగా కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు








**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్):** బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హోదానే బ్రస్టు పట్టిస్తున్నా కొండా సురేఖ

**- కాంగ్రెస్ పార్టీ వెంటనే బర్తరఫ్ చేసి కేటీఆర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**- పెద్దపల్లి టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 03 అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మంత్రి కొండా సురేఖ ను బర్తరఫ్ చేసి కేటీఆర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ నాయకురాలు దాసరి పెద్దపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖ కేటీఆర్ పైన చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా గురువారం రోజున ఆందోళన చేపట్టారు అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ మహిళలందరూ ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటుంటే మంత్రి కొండ సురేఖ కేటీఆర్ ని నోటికి వచ్చినట్టు మాట్లాడడం జరిగిందని తెలంగాణను ముందుకు తీసుకువెళ్ళి అభివృద్ధి చెందాలి అనే విషయాలు పక్కన పెట్టి ప్రతిపక్షం నాయకుల పైన బురద జల్లడానికి మాత్రమే ప్రయత్నిస్తున్నారని అన్నారు తెలంగాణ మంత్రి హోదాని బ్రష్టు పట్టించే విధంగా కొండా సురేఖ వ్యవహరిస్తున్నారని కేటీఆర్పై ఇంకో సారి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రకు వ్యతిరేకించిన బిఅర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంటే దానిని పక్కదారి మళ్లించేందుకే మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి డైవర్షన్ పాలిటిక్స్ ఎక్కువయ్యాయని ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎ ఒక్క హామిని నెరవేర్చలేకపోయారని మోసపూరిత వాగ్దానాలతో అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తే ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెడతారని అన్నారు బతుకమ్మ పండుగకు 2 చీరల చొప్పున అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చెయ్యడం లేదని మాయమాటలతో జనాలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి తెలంగాణ జాగృతి నాయకుడు భూమేష్ బిఆర్ఎస్ నాయకులు భీరం రవి గాజుల రమేష్ అజీమ్ పల్లె రాకేష్ మహేష్ సతీష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాండ్ల తిలకుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 03 అక్షరం న్యూస్ :** అఖిల గాండ్ల తిలకుల మహిళ సంఘం పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బతుకమ్మ సంబరాలకు అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సంకెన భవానిప్రియ హాజరయ్యారు ఈసందర్భంగా భవాని ప్రియ మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ వేడుకలు అని అలాంటి వేడుకలలో తాను పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు అందరూ ప్రజలందరూ సుఖసంతోషాలతో కొనసాగాలని మొక్కుకున్నారు అనంతరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద పండగ బతుకమ్మ పండుగా వేడుకలలో మహిళలంతా ఐక్యంగా ఉండి పాల్గొనడం సంతోషకరమని ఈకార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు బతుకమ్మ పండుగ తొలి రోజు భక్తిశ్రద్ధలతో ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు రకరకాల పూలతో అందంగా పేర్చుకొని వచ్చి సంబరాలు జరుపుకోవాలని అందరినీ ఆకర్షించింది మాహిళలు తెలంగాణ ప్రజల జీవన విధానంతో ముడిపడి ఉన్న అనేక రకాల సాంప్రదాయ పాటలను పాడుతూ కోలాటాలు ఆడుతూ మహిళలంతా ఐక్యంగా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప గాండ్ల తిలకుల సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు జక్కం రమాదేవి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెన్నంపల్లి లక్ష్మి సుజాత టీచర్ తో పాటు ప్రధాన కార్యదర్శి స్వప్న ఉపాధ్యక్షురాలు పుణ్యవతి కోశాధికారి జక్కం స్వరూప తో పాటు అతిథులుగా గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు నులిగొండ ప్రకాష్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జక్కం మారుతి భీమవరం అధ్యక్షురాలు సాయి లక్ష్మి నాయకులు నరిమేటి భద్రయ్య శేఖరయ్య ఇటిక్యాల సత్యనారాయణ జక్కం రవీందర్ జక్కం సత్యనారాయణ నులిగొండ శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ రమేష్ వెన్నంపల్లి శ్రీనివాస్ లెక్కల నగేష్ యువజన నాయకులు వెన్నంపల్లి శశి శరత్ బొల్లం అనిల్ ఆంజనేయులు పాల్గోన్నారు అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందచేసి అతిథులను ఘనంగా సన్మానించారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 3/అక్షరంన్యూస్:** న్యాయవాదిపై దాడికి నిర సనగాఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గురువారం న్యాయవాదులు విధు లను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్య క్షుడు నవీధ్ పర్వేజ్ మాట్లాడుతూ హైద రాబాదులోని నాంపల్లి సిటీ సివిల్ కోర్టు న్యాయవాది మొహమ్మద్ అబ్దుల్ కలీంపై పోలీసులు దాడికి దిగడం సిగ్గుచేటని దాడి కి పాల్పడిన మాదన్నపేట పోలీసులపై వెం టనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు జి గోపాల్ రావు సతీష్ కుమార్ నామా శ్రీకాంత్ పద్మ పండరి సాయి ప్రకాష్ దేశ్ పాండే సాయిబాబా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 3/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని అన్నాసాగర్ గ్రామపరిధిలోని మత్తడి ప ల్లి శివారులో గురువారం వ్యవసాయ అధి కారులు వరి పంటను పరిశీలించారు వరి కాండం పైన దోమ రసం పీల్చడం వల్ల వరి దుబ్బులు ఆకులు ఎండిపోయి దిగుబడి తగ్గిపోతుందని రైతులకు వివరించారు దీ నినివారణకుఎకరాకు 120 గ్రాముల మెట్రో జోన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చే యాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజా గౌడ్ ముఖిద్ రైతులు పా ల్గొన్నారు

## శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యంలో దేవి నవరాత్రోత్సవాలు



**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 03 (అక్షరం న్యూస్ ):** శరనవరాత్రుల్లో భాగంగా మండలం లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగ ప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని వెదురుగట్ట గ్రామంలో స్థానిక పద్మ శాలి వీధిలో శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యం లో ప్రతి ఏడు లాగే ఈయేడు కూడా గురువారం దేవీ నవరాత్రులను ఘనంగా ప్రారంభించారు మిరుమిట్లు గొలిపేలా మండపాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చి దిద్ది అందులో అమ్మవారి ప్రతిమను పెట్టారు . ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా దేవి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్దలతో నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని మేము కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు . ఈ తొమ్మి రోజుల పాటు అమ్మవారు తొమ్మిది అవతారాల రూపంలో అలంకరిస్తామని ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఆయా రోజును బట్టి ప్రసాదంగా పులిహోర ,లడ్డు, చక్ర పొంగలి ,బెల్లపు పొంగలి ,శెనిగలు ,నివేదనగా సమర్పించడం తో పాటు ఈ తొమ్మిది రోజులు ఆయా రోజును బట్టి తొమ్మిది రకాల చీరలతో అమ్మవారిని అలకరిస్తున్నట్లు తెలిపారు మొదటి రోజున ఉత్తర భారతంలో కలశాన్ని ప్రతిష్టించి, శైలపుత్రి దేవిని గా పూజించారు ఈ రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు . రెండోరోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా ,మూడో రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా, నాలుగోరోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా ఐదో రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా ,ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా ,ఏడో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో ,ఎనిమిదో రోజు దుర్గాష్టమి. అమ్మవారు ఈ రోజున దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో , తొమ్మిదో రోజు మహర్నవమి. ఈ రోజున అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు భక్తుల కు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాకులు చెప్పారు చివరి రోజు అమ్మవారిని డప్పు చప్పుళ్లతో బాజా బజంత్రీల కోలాట నృత్యాలతో రథం పై గ్రామా ప్రధాన వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించి చెరువులో నిమర్జనం చేయనున్నట్లు శ్రీ వినాయక యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనుమాండ్ల వినోద్ (బిట్టు) సిరిపురం కమలాకర్ తెలిపారు .

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి**
**- అటహాసంగా సిఐటియు శాఖ మహాసభ**




**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 3/ అక్షరం న్యూస్ :** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల మొదటి శాఖా మహాసభను ప్రారంభిస్తూ జండా ఆవిష్కరించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు అభద్రత భావంతో జీవిస్తున్నారని ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్నారని అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులనే వారే లేకుండా అందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పినందున ప్రభుత్వం ఆ దశగా ఆలోచన చేసి వారందరికీ భరోసా కల్పించాలని అన్నారు అనంతరం జరిగిన మహాసభలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు మాట్లాడుతూ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేసినారు కార్మికుల సమస్యల మీద పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం నూతన శాఖకార్యదర్శిగా అబ్బా రామాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి, నకిరికంటి నాగరాజు పార్టీ సభ్యులు కృష్ణ , నరసింహారావు, రమణ, అంజలి , గీత, కుమారి,ఎంబి నర్సారెడ్డి, వెంకటరమణ, మెహబూబా , తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- కోట శివశంకర్ పిలుపు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 అక్టోబర్ /అక్షరం న్యూస్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆర్పిఐ పార్టీ 67 సంవత్సరాలు పూర్తి చేసుకొని 68వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్ పి ఐ పార్టీ 68వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్.పి.ఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోట శివ శంకర్ మాట్లాడుతూ అణగారిన ప్రజల హక్కుల కోసం మనకంటూ ఒక పార్టీ ఉండాలని మన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు అగ్రవర్ణ పార్టీలకు ఊడిగం చేయొద్దని ఎవరి దయా దక్షిణ్యాల మీద పదవులు పొందకూడదని మన ఓటు మన రాజ్యం అనే నినాదంతో రాజ్యాధికారం కోసం అంబేద్కర్ మరణాంతరం అంబేద్కర్ అనుచరులు ఆర్.పి.ఐ పార్టీని స్థాపించడం జరిగిందని ఆ పార్టీ విజయవంతంగా 67 సంవత్సరాలు పూర్తి చేసుకొని 68వ పుట్టినరోజు సందర్భంగా మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పార్టీలో చేరాలని అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఆర్పిఐ పార్టీలో అందరూ చేరి ఆర్పిఐ పార్టీలో సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపేతం చేసి ఆర్ పి ఐ పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు.

## అమ్మవారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 03/ అక్షరం న్యూస్ :** అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మైలార్ దేవ్‌పల్లి డివిజన్లోని గణేష్ నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా మొదటి రోజు పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆయన దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, బాస శీను, చెరుకు అమరేందర్, ఎం.గిరి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


## దేవీ నవరాత్రి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తీసుకోవాలి

**పోత్కపల్లి ఎస్ ఐ జి. అశోక్ రెడ్డి**



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 03(అక్షరం న్యూస్):** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో దేవీ నవరాత్రులు ఉత్సవాలు పోలీసుల అనుమతితో నిర్వహించుకోవాలని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ఎం శ్రీనివాస్ ఐపిఎస్. పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ . మరియు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఆదేశానుసారము ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి. దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. దుర్గామాత మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలి. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరు. దుర్గామాత మండపము వద్ద బ్యారికేటింగ్ కట్టాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్ మరియు నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని. పోత్కపల్లి ఎస్ ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓదెల గ్రామానికి చెందిన వ్యక్తి మృతి



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 03(అక్షరం న్యూస్):** ఓదెల గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి దొమ్మటి చంద్రయ్య తన బంధువుల ఇంటికి ఓ శుభకార్యానికి వెళ్లి వచ్చే తరుణంలో సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట పెట్రోల్ పంపు సమీపంలో తన మోటార్ వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా పద్మ శ్రీకాంత్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 3/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మునిసిపాలిటీని ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ పార్టీకి చెందిన10వవార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ నూతన చైర్మన్ గా ఎన్నిక య్యారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆ దేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి ముని సిపల్ కార్యాలయంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రొసీడింగ్ ఆఫీసర్ మన్నే ప్రభాకర్ ఎన్నిక ను నిర్వహించారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మద న్ హన్ రావు ఎక్స్ అఫీషియో హోదాలో హాజరయ్యారు మునిసిపాలిటీలో12 మం ది కౌన్సిలర్లు ఉండగా 8 మంది కౌన్సిలర్లు పద్మ శ్రీకాంత్ ను బలపరచడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రొసీడింగ్ ఆఫీసర్ ఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ ప్రకటిం చారు నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్ని కైన పద్మ శ్రీకాంత్ ను ఎమ్మెల్యే మదన్ మో హన్ తో పాటు కౌన్సిలర్లు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా మని అన్నారు చైర్మన్ గా పద్మ శ్రీకాంత్ ఎ న్నిక కావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆయన అభిమానులు పట్టణంలో టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు తదితరులుకాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సెల్‌ఫోన్ పోతే ఆందోళనవద్దు

**- ఎల్లారెడ్డి పట్టణ :ఎస్ఐ బొజ్జ మహేష్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 3/అక్షరం న్యూస్:** సెల్ ఫోన్ పోతే ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తి రిగి పొందవచ్చని పట్టణ ఎస్సై బొజ్జ మహే ష్ తెలిపారు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో గు రువారం చోరీకి గురైన సెల్ఫోన్ ను స్వాధీ నం చేసుకొని తిరిగి బాధితునికి అప్పగిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన కొ ట్టంల అక్షయ తన సెల్ ఫోన్ ను గత నెల 23వ తేదీఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోగొ ట్టుకాగా 25వ తేదీన సిఐఈ ఆర్ పోర్టల్ లో నమోదు చేసి ఈనెల 2వ తేదీ దానిని స్వాధీనం చేసుకుని గురువారం బాధితుని కి అందజేసినట్లు తెలిపారు సెల్ఫోన్ అం దుకున్న బాధితుడు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపాడు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ప్రతి వారం అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లలో భోజనం నాణ్యతను తనిఖీ చేయాలి..**
**- ప్రతి హాస్టల్ లో విద్యార్ధులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు..**
**- హాస్టల్ లో పని చేసే వంట సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి..**
**- హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**
**- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్):** జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లాలో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్, సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లలో అందిస్తున్న భోజనం, పిల్లలు పడుకునేందుకు డార్మెటరీ, మంచాలు, మరుగుదొడ్లు, స్నానాల గదుల లభ్యత, కుక్, వార్డెన్, హెల్త్ అసిస్టెంట్లకు అవసరమైన శిక్షణ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి మాట్లాడుతూ, ప్రతి వారం జిల్లాలోని వివిధ వర్గాల అభివృద్ధి అధికారులు 3 సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేసి, భోజనం నాణ్యతను పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో భోజన పదార్థాలు, సామాగ్రి సరఫరా టెండర్ జారీ చేసే సమయంలో గత రికార్డులను పరిశీలించి అర్హులకు, నాణ్యమైన పదార్థాలు సరఫరా చేసిన వారికే అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో టాయిలెట్ల నిర్వహణ స్థితిగతుల వివరాలు కలెక్టర్ తెలుసు కున్నారు. ప్రతి రోజూ టాయిలెట్లను శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్ లలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వసతి గృహాలకు వచ్చిన ఆహార పదార్థాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి డెలివరి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆహార పదార్థాల డెలివరీ, స్టోరేజిలో వీరిని భాగస్వామ్యం చేయాలని అన్నారు. హాస్టల్ లో పిల్లలకు ఎప్పుడూ తాజా భోజనం అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించకూడదని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. హాస్టల్ లో విద్యార్థులు కొంత సమయం ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన స్పోర్ట్స్ మెటీరియల్ కల్పించాలని అన్నారు. పిల్లలు వినోదాత్మకంగా గడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో డోర్స్, కిటికీలకు వెంటనే మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల హాస్టల్స్ లో రుతుక్రమం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ న్యాప్ కిన్ డిస్పోజల్ పై అవగాహన కల్పించాలని అన్నారు.సమావేశంలో లిఅదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలి మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ వివరాలు ఆరా తీశారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన మేర మంచాలు, పరుపులు ఉండాలని, తక్కువ ఉంటే అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. హాస్టల్స్ లో ఫుడ్ కమిటీ సంబంధిత విద్యార్థులతో ఏర్పాటు చేయాలని, ఫుడ్ కమిటీలో కొత్తగా చేరే పిల్లలను భాగస్వామ్యం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. దసరా సెలవులలో పిల్లలు ఉండని నేపథ్యంలో వసతి గృహాల్లో పనిచేసే వంట సిబ్బంది, వార్డెన్ లకు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించడంపై అవసరమైన శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం అవసరమైన అదనపు టాయిలెట్ల నిర్మాణం, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, ఆర్.సి.ఓ లు కత్తి వెంకట రామయ్య, కె. నాగేశ్వరరావు, ఇఇ లు పి. విన్సెంట్ రావు, ఎన్.ఎస్. రామ కోటి, డిఇ లు, ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**
**- 100 శాతం గర్భిణీ మహిళలు ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి**
**- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా పటిష్ట కార్యాచరణ**
**- అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్):** జిల్లాలోని గర్భిణీ మహిళలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గర్భిణీ మహిళల వైద్య సేవలపై, గ్రామంలో పారిశుధ్యం పై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణి స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. సబ్ సెంటర్ల వారీగా ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని అన్నారు. జిల్లాలో 100 శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్లకు, మెడికల్ అధికారులు, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, గర్భం దాల్చిన మహిళలను గుర్తించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రికి రిఫర్ కావాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆశా కార్యకర్తలతో ట్యాగ్ చేయాలని, ప్రసవం సమీపంలో ఉన్న గర్భిణీ మహిళలను ఆశా కార్యకర్తలు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో అనీమియా కేసులను గుర్తించి వారికి అంగన్వాడి కేంద్రాల ద్వారా అవసరమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఎన్.సి.డి. సర్వే లో వచ్చిన ఫలితాల ప్రకారం మందుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలని, ఈ మందులను ప్రజలు వాడే విధంగా చూడాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాలలో సర్వే నిర్వహించాలని అవసరమైన నేపథ్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల అధికారులతో సమయాన్ని తీసుకుంటూ మెరుగైన పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ప్రభుత్వ సిబ్బంది విధులకు హాజరు కావాలి

**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**
**- కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్షించిన అదనపు కలెక్టర్..**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 3 (అక్షరంన్యూస్):** కలెక్టరేట్ లో కలెక్టరేట్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అదనపు కలెక్టర్ డి. మధు సూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టరేట్ విభాగాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాలలో పెండింగ్ ఫైల్స్, రన్నింగ్ ఫైల్స్ వివరాలను తెలుసుకొని, సకాలంలో వాటి డిస్పోజల్ కు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ లో విధులు నిర్వహించే కలెక్టరేట్ సిబ్బంది ఉదయం 10-30 గంటల వరకు లాగిన్ కావాలని, సకాలంలో విధులకు హాజరు కావాలని, అదే విధంగా సాయంత్రం విధులు ముగించే సమయంలో కూడా లాగ్ ఔట్ తప్పనిసరిగా కావాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా బీఆర్‌ఎస్ పార్టీ పర్యటనలు





**- సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని వెల్లడించిన ధనరాజ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 03/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు శ్రమించాలని బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్ అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటివల మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో తీర్మానించిన మేరకు గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, సీనియర్ నాయకుడు మహమ్మద్ కలీం, షేక్ ఆరిఫ్ ల ఆధ్వర్యంలో డాలర్ హిల్స్ కాలనీ, ఖిద్రా కాలనీలను వారు సందర్శించారు. స్థానికంగా నెలకొన్న పలు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. మంచినీటి సరఫరా, నీటి పైపులైన్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన గుర్తించారు. కిద్రా కాలనీలోని మసీదు కొరకు పంచాయతీ పరిపాలనా సమయంలో వేసిన బోరును మసీదుకు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను తెలుసుకున్న బీఆర్ ఎస్ నాయకులు అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి, అందే లక్ష్మణరావు, బొడ్డు శ్రీధర్, సంగం శ్రీకాంత్, ముత్తంగి లక్ష్మయ్య, యలాల కిరణ్, రాజేంద్రప్రసాద్, రేఖ, భానుచందర్, అశ్వక్ అలీ, ఈదులకంటి మహేష్, సుమ, నలిని, మోనిష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609